# మూఢనమ్మకాలు
# నాస్తిక దృష్టి

గోరా

***Title*** **:** *Moodha Nammakalu - Nastika Drusti*
***Author*** **:** *Gora (1902-1975)*
: ATHEIST CENTRE

| | |
|---|---|
| ప్రథమ ముద్రణ | : నాస్తిక కేంద్రం, 1976 |
| ద్వితీయ ముద్రణ | : నాస్తిక కేంద్రం, 1977 |
| తృతీయ ముద్రణ | : నాస్తిక కేంద్రం, 1980 |
| చతుర్థ ముద్రణ | : నాస్తిక కేంద్రం, 1984 |
| పంచమ ముద్రణ | : నాస్తిక కేంద్రం, 1994 |

వెల : 70/-

ముద్రణ
**వాసవ్య బుక్‌హౌస్**
నాస్తిక కేంద్రం, విజయవాడ.
ఫోన్ నెం: 0866 - 2472330

# విషయసూచిక

1. ప్రచురణకర్తల మాట ........................................ 5
2. నిర్మాణాత్మక నాస్తికత్వం ........................................ 6
3. పరిచయం........................................ 8
4. నిప్పుల మీద నడవడం........................................ 26
5. తలలున్న తాటిచెట్టు........................................ 28
6. మలబారు "మహావిష్ణు" ........................................ 30
7. అనుమానంలేని అబద్ధాలు........................................ 33
8. రాతిలో కప్ప........................................ 35
9. దయ్యాలు........................................ 37
10. దైవ విశ్వాసము – కలలు........................................ 40
11. అబద్ధ ప్రచారాన్ని అరికట్టండి........................................ 42
12. కరి మ్రింగిన వెలగపండు........................................ 45
13. గుమ్మడితీగ ........................................ 46
14. దృష్టి దోషం ........................................ 49
15. జాతరలు........................................ 51
16. మహిమలు........................................ 53
17. క్రీస్తు దేవుని కుమారుడా? ........................................ 55
18. క్రీస్తు – దేవదూతలు........................................ 57
19. మౌఢ్యం ఎక్కడ ఉన్నా తొలగించాలి ........................................ 59
20. పండితుల మౌఢ్యం........................................ 62

21. ఆస్తికత్వం – తేలు మంత్రం................................................ 65

22. పిప్పిపన్ను.................................................................. 67

23. కర్ణపిశాచి.................................................................. 69

24. సత్య నిర్ధారణలో రహస్యం కూడదు...................................... 71

25. అనుమానం పెనుభూతం.................................................. 74

26. చావు లేకుండా చేసుకోగలమా? ........................................ 76

27. ఏకకణ జీవులు.......................................................... 78

28. ప్రాణాన్ని మనం సృష్టించగలం..............................................79

29. జీవాత్మ...................................................................... 82

30. యోగాభ్యాసం.............................................................. 85

31. కాళ్ళకు బంధాలు.......................................................... 87

32. "లేచిన వేళ మంచిది కాదు"...............................................89

33. మతాలలోని కిటుకు...................................................... 91

34. నీతి, త్యాగం ఎందుకు?.................................................. 93

35. ప్రశ్నల పరంపర............................................................ 95

36. సంఘదృష్టిలేని సన్యాసులు.............................................. 97

37. పరీక్షించండి................................................................ 101

38. సామాజిక నేరము.......................................................... 105

39. మహిమల మనస్తత్వం సామాజిక రోగం.................................. 107

40. విజ్ఞానానికి ఉపయోగం ఉండాలి.......................................... 110

.

# మూఢనమ్మకాలు - నాస్తిక దృష్టి

# నిప్పుల మీద నడవడం

**మ**న ప్రాంతంలో నిప్పుల మీద నడవడం ఒక పెద్ద మూఢనమ్మకంతో ముడిపెట్టబడి ఉంది. కొన్ని కొన్ని దైవారాధన సందర్భాలలో గొప్ప ఘనకార్యంగా నిప్పుల మీద నడుస్తారు. నడుచుటకు ముందు ఉపవాసాలు, స్నానాలు, జపాలూ చేస్తారు. ఇది ఒక దైవమహిమ అంటారు.

కాని ఇందులో సత్యం వేరు. దరిదాపు ఒక పెద్ద బండీ బరువు కట్టెను ఐదు, ఆరు గంటల కాలం బాగా కాల్చి కణకణలాడే ఆ బొగ్గును దళసరిగా, బల్లపరుపుగా పరచి దానిమీద ఎవరైనా ఎప్పుడైనా నడపవచ్చు. ఆ నిప్పు కాలదు. కాలికి వెచ్చగా ఉండవచ్చేగాని, చురకదు. స్నానాలతోను, ఉపవాసాలతోనూ, దైవప్రార్థనలతోనూ దీనికి సంబంధం లేదు.

ఇట్లు నిప్పుమీద ఎవరైనా నడచి నిర్ధారణ చేసుకొనవచ్చును.

అయితే నిప్పు ఎందుకు కాలదు అనేది ప్రశ్న. దాని గురించి యదార్థం తెలుసుకొనుటకు ప్రయత్నించవలసినదే. ఇట్లు ప్రయత్నం చేయుటవల్లనే విజ్ఞానం అభివృద్ధి చెందుతుంది.అంతేగాని సోమరి పోతులమై విషయాలు తెలుసుకొనుటకు అశ్రద్ధ వహించి మనకు తెలియనిదల్లా దైవమహిమ అంటే, అల్పసంతృప్తి కలుగునేమో కాని, విజ్ఞానం కలుగదు. నిజానికి దైవనమ్మిక పోతేనేగాని విజ్ఞానం పెరగదు.

నిప్పు ఎందుకు కాలదో ఆలోచిద్దాం. కణకణలాడే నిప్పులు కాలకపోవడానికి కారణం, అది చాలా వేడిగా ఉండడటమే.

మన చర్మం ఎప్పుడూ కొంత తడిగా ఉంటుంది. అంతేకాక నిప్పుమీద నడిచేవారు సాధారణంగా ముందు కాళ్ళు కడుక్కుంటారు కూడాను. బాగా వేడిగా ఉన్న నిప్పుమీద తడిగా ఉన్న పాదం పడగానే ఆ తడి వెంటనే ఆవిరి అవుతుంది. చర్మానికీ, నిప్పుకీ మధ్య ఈ ఆవిరి ఒక తెరగా అడ్డు ఉండి చర్మానికి వేడి ఎక్కనివ్వదు. నిప్పుమీద ఎవరూ చాలా సేపు నిలబడరు. పరుగులో పాదంవేసి పాదంతీసే అంతసేపట్లో ఈ ఆవిరి అడ్డువలన చర్మ కాలదు. ఆలశ్యం అయితే కాలుతుంది.

ఈ విధానాన్ని ఒక ఉదాహరణ స్పష్టపరుస్తుంది.

కొలిమిలో ఇనుపసామాను కాల్చేటప్పుడు కొంత సేపటికి ఇనుము బాగా వేడెక్కి ఎఱ్ఱగా అవుతుంది. అప్పుడు దానిమీద నీళ్ళు జల్లండి. ఆ నీటిబిందువులు వెంటనే ఆవిరి అయిపోక, కొంచెంసేపు నీరుగాను ఉంటాయి. తరువాతగాని ఆవిరి అయిపోవు.

అంత వేడిమీద నీరు ఎందుకు వెంటనే ఆవిరి అవలేదు అని ఆలోచించండి. ఆ ఇనుము అంత వేడిగా ఉండటమే దాని కారణం.

ఎర్రగా కాలిన ఇనుమును నీటిబిందువు తాకిన తక్షణం దగ్గరగా యున్న నీటి పొర వెంటనే ఆవిరి అయింది. తక్కిన నీటికి, వేడి ఇనుముకు మధ్య ఈ ఆవిరి ఒక తెరగా మారి వేడిని పైనున్న నీటికి వెళ్ళకుండా అడ్డింది. అట్లు అడ్డగలిగిన కొంతసేపూ పైనున్న నీరు వేడెక్కదు.

ఇంత విస్తారం వేడిలేని ఇనుముమీద నీరు జల్లితే నెమ్మదిగా అంత నీరూ ఒక్కసారిగా ఆవిరి అవుతుంది. ఎందుకంటే వేడి తక్కువ వల్ల ఇనుమును తాకిన వెనువెంటనే నీరు ఆవిరికాదు. ఆవిరి తెర మధ్య లేకపోవుటచేత అంత నీరూ ఒక్కసారి వేడెక్కుతుంది.

ఈ విషయం తెలుసుకుంటే నిప్పుమీద నడిచేటప్పుడు నిప్పు ఎంత వేడిగా వుంటే అంత తక్కువ కాళ్ళు చురుకుతాయని గ్రహించవచ్చు. కాళ్ళు కడుక్కుని తడి చేసుకుంటే మరీ మంచిది. నిప్పు వేడి తక్కువగా వున్నప్పుడే కాళ్ళు కాలతాయి. దీనిని ఫిజిక్సులో గ్లొబాయిడల్ యాక్షన్ అంటారు.

ఈ విధంగానే ప్రతి విషయం మనం తెలుసుకోడానికి ప్రయత్నించాలి. దైవదృష్టి, దైవమహిమ, దైవసంకల్పం అను మూఢనమ్మకాలను త్రోసివేస్తే తప్ప విషయాలను నిర్ధారణ పూర్వకంగా తెలుసుకొనుటకు దీక్ష ఏర్పడలేదు.

("సంఘం," 30-1-1949)

# గుమ్మడి తీగ

మన ఆలోచనలలో ఎంత సద్భావం ఉన్నప్పటికీ వాటిలో ఒక పెద్ద లోటువుందని ఋజువు చేయుటకు ఈ క్రింది ఉత్తరం ఒక నిదర్శనం.

లేఖ : –

"మా గ్రామములో ఒక బావివద్ద గుమ్మడి పాదులు పెట్టిరి. సదరు పాదులలో ఒకటి పెద్దదయి ఒక గజం దూరం వరకు తీగ మామూలుగా వచ్చి అచ్చటినుంచి కొంచెం కొంచెముగా లావు అయి, అందులో లావు వెడల్పుగా వచ్చి చివరకు మూడుగావచ్చి ఆగిపోయినది. ఆ మూడు కలసి నాగుపాము యొక్క పడగ మాదిరిగా అయినవి. తీగ పెరుగుటలేదు. అచ్చట ఉన్నవారివల్ల నాగుపాము యొక్క ఆకారము ఉన్నదని తెలియగా చాలామంది ప్రజలు వెళ్ళి చూచి నాగుపాము వెలసినది. అంతా నాగేంద్రుడే అని కానుకలు వగైరాలు వేయుచున్నారు. అందులో ఒక ఉద్యోగస్తుని భార్యగార్కి కురుపు లేచి నయము కాకున్న, పాము దగ్గరకు వెళ్ళి అచటి బండారు సదరు కురుపుకు వ్రాయగా మానినట్లున్నూ, కొన్ని రోజులకు గణం పూని నాకు ప్రతి ఆదివారము మేళములతో సంబరము చేయవలెననియు, గుడి కట్టవలెననియు ఆమె చెప్పినట్లున్నూ, సదరు ఉద్యోగస్తులు క్రిందటి ఆదివారము మేళములతో సంబరము చేయించినారు. ఆ సంబరమును చూచుటకు ఒక అరవమనిషి వెళ్ళగా ఆమెకు గణము పూనినదట హారతి కర్పూరము చేతిలో వెలిగించగా వెలిగినది, వెలుగుచున్న కర్పూరమును నోటిలో వేసికోగా ఆరిపోయినది. మరలా వెలిగించబోగా సదరు కర్పూరము కొబ్బరిముక్క అయినదట. మా గ్రామములో చాలా వింతగా

చెప్పుకొనుచున్నారు. నాకు ఏమియు అర్థము అవటలేదు. అది అంతయు నిజముగా దేవుడే అంటారా? మీ అభిప్రాయము వెల్లడించ గోరెదను".

పై జాబులో రెండు విషయాలున్నాయి. ఒకటి పాము పడగవలెనున్న గుమ్మడితీగ; రెండు హారతి కర్పూరం కొబ్బరి ముక్కగా మారుట. ముందు హారతి కర్పూరం విషయం తీసుకొంటే, చేతిలో వెలిగించుట, వెలుగుతున్న హారతి కర్పూరమును నోటిలో వేసుకొనుట కొందరికి ఆశ్చర్యముగా కనబడవచ్చునేగాని, ఆశ్చర్యం ఏమీలేదు. నిప్పుమీద నడిచినట్లే, సాహసిస్తే అవి జరిగి పోయే పనులు. చేతిలో హారతి కర్పూరము వెలిగించగానే కొన్ని క్షణముల వరకు ఆ వేడి క్రిందవరకు ప్రాకదు. అందుచేత కొంత సేపటివరకు చెయ్యి చురకకుండానే హారతి కర్పూరమును వెలిగించవచ్చు. వెలుగుచున్న హారతి కర్పూరమును నోటిలో వేసికొని గప్పున పెదిమను మూసివేస్తే గాలి తగలక హారతి కర్పూరం ఆరిపోతుంది. అందులోనూ ఆశ్చర్యం లేదు. ఇది కొంచెం అలవాటుతో, చాలామంది చేస్తారు. కొత్తగా చూచినవారికి అది వింతగా ఉంటుంది. కాని ఆరిపోయిన హారతి కర్పూరమును నోటిలోనుంచి చేతిలో వేసికోగానే అది కొబ్బరిముక్కగా మారిందని చెప్పినమాట మాత్రం శుద్ధ అబద్ధం. అది అట్లాగు జరుగలేదు. నిజంగా అట్లు జరిగినట్లయితే అందులో ఒక మోసం ఉంది. ఇది వరకు ఒక కొబ్బరిముక్కను నోటిలో ఉంచుకుని హారతి కర్పూరం బదులు ఈ దాచిన కొబ్బరిముక్కను నోటిలోనుంచి బయటకు పడవేసి వుండాలి. అంతేగాని ఆ హారతి కర్పూరం కొబ్బరిముక్కగా మారిందని చెప్పుట అబద్ధమో, మోసమో అయితీరుతుంది. ఇదిగో పులి అంటే అదిగో తోక అనవద్దు. మూఢవిశ్వాసపరులు ఇటు గుమ్మడిపాదును పూజించుచున్నారు. గనుక అటు హారతి కర్పూరం కొబ్బరిముక్కగా మారిందని చెప్పగానే ఇంకేమి ఆలోచించకుండా నమ్మేశారు. ఇది అంధ విశ్వాసమేకాని, సత్యం మాత్రం కాదు.

ఇక గుమ్మడిపాదు మాట. గుమ్మడిపాదు తీగ చివరను పురుగు కొట్టివేస్తే అప్పుడప్పుడు అటువంటి వెర్రితలలు వేస్తుంది. వంగ చెట్టును పురుగు కొట్టివేస్తే వెర్రితలలు వేయుట సాధారణంగా మనం చూస్తూ ఉంటాం కనుక. అది అంత ఆశ్చర్యంగా మనకు కనపడదు. తాట్టిచెట్టుకు కొమ్మలు, గుమ్మడి తీగ సర్పస్వరూపముగా మొండిపడుట అసాధారణ విషయాలు. ఆరువేళ్ళ మనుష్యులు, రెండుతలలు కోడిపెట్టలు, అయిదు కాళ్ళ ఆవులు, జంటనిమ్మకాయలు ఇవి అసాధారణ విషయాలే. కాని అవి అప్పుడప్పుడు వుంటూ వుంటాయి. అంతమాత్రాన మనం ఆశ్చర్య పడవలసిన అవసరం లేదు.

అసాధారణ విషయాలను చూసి వాటిని పరిశీలించుటలో ఇంత శ్రద్ధ పూనడము మన సంఘదృష్టిలో లోపాన్ని సూచిస్తున్నది. ఎందుకంటే మన ఇంటిలోనూ,

# పండితుల మౌఢ్యం

మంత్రాల గురించి ఇంకా చాలామందిలో రకరకాలయిన నమ్మకాలు ఉన్నాయి. ఇది సామాన్య ప్రజలలోనే కాదు, పది పుస్తకాలు చదువుకుని పండితులు అనిపించుకునే వారిలో కూడా ఈ మంత్రాల నమ్మకం ఉంది. నిజానికి ఈ పండితులలోని నమ్మకమే పామరుల్ని తబ్బిబ్బు చేస్తున్నది. ఒక జిల్లా డాక్టరు తన కుమార్తెకు చప్పి వేస్తే, ఆ పిల్లను మంత్రానికి పంపారు. తనకు మంత్రాలలో నమ్మకం లేకపోయినప్పటికీ, ఇంట్లో భార్య బాధ పడలేక పిల్లలను మంత్రానికి పంపారంటే, భార్యలో ఈ నమ్మకాన్ని ఎందుకు పోగొట్టలేదు? నలుగురిచేతా మన్ననలు పొందేవారు, ఎంత చిన్న విషయంలోనైనా అశ్రద్ధ వహిస్తే ప్రజా సామాన్యంలో అది ప్రమాదం తీసుకువస్తుంది.

అసలు పండితులలో అది అశ్రద్ధకాదు. వారిలోనే ఇంకా కొన్ని కొన్ని నమ్మకాలు వదలిపోలేదు. వారి మూఢనమ్మకాలకి పూర్వాచార పారాయణత్వానికి ఏవేవో తెలివితేటలుగా సమాధానాలు చెప్పుతూ తప్పించుకు తిరుగుతారు. సూర్యుడు చుట్టూ భూమి, భూమి చుట్టూ చంద్రుడు తిరగడం వల్ల గ్రహణాలు ఏర్పడతాయని ఉపాధ్యాయుడు బడిలో పాఠాలు చెప్పుతూ, ఇంటివద్ద గ్రహణసమయంలో రాహుకేతువులకు జపం చేస్తారు. వీరిని చూచి వారి విద్యార్థులు ఏమనుకోవాలి? వారిని ఆదర్శంగా తీసుకోవాలి లేక ఏదో డబ్బుకొరకే ఉపాధ్యాయ వృత్తిగాని, అంతకుమించి ఆయన మీద గురుభావం ఉండరాదనుకోవాలా? ఇలాగే పాండిత్యానికి, ప్రవర్తనకు సంబంధం లేకపోవడం చేతనూ, పండితుల్ని ఆదర్శంగా ప్రజల ఎంచడం చేతనూ, సామాన్యులలో చాలా అవకతవకలు ఏర్పడుచున్నవి.

కాని, సత్యం తేల్చుకోవాలంటే పాండిత్యంతోనూ, ఒడ్డు పొడుగులతో సంబంధం లేదు. ప్రత్యక్షంగా, ఎవరైనా ఋజువు చేసుకోవచ్చు. తాతలనాటి నుంచి వచ్చే మూఢనమ్మకాలు వదిలిపోవాలంటే, ఋజువు చేసుకోనిదే ఏ విషయం కూడా సత్యం అనరాదు.

మంత్రాల విషయంలో సత్యాసత్యాలు తేల్చుకోవాలంటే ఈ క్రింది మూడు దశల్లోనూ ఋజువు కావాలి.

1. మంత్రం వెయ్యగా తగు ఫలితం ఏ సందర్భంలోనైనా నిశ్చయంగా వచ్చిందా?

2. ఇది ఒక ప్రత్యేక విషయమా? లేకపోతే సర్వసామాన్యంగా జరుగుచున్నదా?

3. మంత్రాల మీద నమ్మకం లేనివారికి, ఆ మంత్రగాడు తన మంత్ర మహిమ గురించి పదిమంది మధ్య ప్రదర్శనం ఇచ్చి చేసి చూపిస్తారా?

మొదటి రెండింటి గురించీ పుకార్లు వినడం కాకుండా స్వయంగా చూచి నిరూపణ చేసుకోవాలి. తరువాత మూడవ షరతు ముఖ్యం. ఈ దశల్లో మంత్రాల యదార్థాన్ని పరీక్షిస్తే మంత్రాలు అబద్ధం అని స్పష్టంగా తేలిపోతుంది. తేలు, పాము, చప్పి, పుప్పి, – ఈ మంత్రాల్లో మందో, మోసమో ఉంది.

మంత్రాల్లో నమ్మకం వ్యాధులతో ఆగక, ఎక్కడో పాముకు మంత్రం వేస్తే అక్కడ కుదురుతుందనీ, పోయిన వస్తువుల గురించి ప్రశ్నలు చెప్పుతారనీ, అంజనం వేస్తారనీ ఈ విధంగా రకరకాల వదంతులు ఉన్నాయి. ఇదిగో పులి అంటే అదిగో తోక అన్న రీతిగా మంత్రాల గురించి నమ్మేవారుంటే ఎన్నైనా కథలు పుట్టిస్తారు. దయ్యాల గురించి మంత్రం వేస్తారు అంటారు. అసలు దయ్యాలే లేనప్పుడు దయ్యాల గురించి మంత్రం ఏమిటి?

మంత్రాల్లో నమ్మకం వల్ల కనికట్టులోనూ, శాపాలలోనూ నమ్మి పూర్వ ప్రజలు చాలా భయపడేవారు. శపిస్తారని కొందరికి పాదాక్రాంతులయ్యేవారు. ఆ నమ్మకాలు ఇప్పుడు విడిపోవడం కొంత నయం.

మానవునికి అతీతమైన శక్తులు ఏవో ఉన్నాయన్న ఆస్తిక నమ్మకం వల్ల మంత్రాల్లో భయభక్తులు ఏర్పడ్డాయి. ఆస్తిక నమ్మకం తప్పు. సరియైన విజ్ఞానం పెరగాలంటే నాస్తికదృష్టి వచ్చితీరాలి. నాస్తిక దృష్టివల్లగాని నిర్ధారణా, సత్యాసత్య వివేకం కలగదు. ఆస్తిక నమ్మకం ఉన్నంతకాలం ఎవరెవరో ఋషులలోనూ, పాతశాస్త్రాలలోనూ నమ్మకాలు, ఎవరో ఎక్కడో ఏదో చేశారన్న వెర్రివిశ్వాసం ఉండి వాస్తివిక దృష్టి ప్రబలదు.

# ప్రాణాన్ని మనం సృష్టించగలం

"మనిషి అన్నీ చేయవచ్చునుగాని, ప్రాణాన్ని మాత్రం సృష్టించలేడు" అంటూ ఆక్షేపిస్తారు. ప్రాణాల్ని సృష్టించడము దేవుడే చేయాలంటారు. దేవుణ్ణి సమర్థించడానికి ఈ వాదన ఎంతో లోపభూయిష్టమైనది. అయినప్పటికి ప్రాణాన్ని సృష్టించడం అనే వాదనే జనసామాన్యములో ఆస్తిక నమ్మకానికి అండగా నిలిచి ఉంది. "దేవుడు లేకపోతే చచ్చినవాడిని బ్రతికించగలవా? క్రొత్త ప్రాణాన్ని సృష్టించగలవా?" అని సామాన్యంగా అడుగుతారు. ఇదివరలో "దేవుడు లేకపోతే వర్షాన్ని కురిపించగలవా?" అని అడిగేవారు. అది ఇప్పుడు యంత్రసహాయంతో చేస్తున్నారు. ఇప్పుడు సాధారణంగా మిగిలిందల్లా ప్రాణాన్ని సృష్టించడమే.

దేవుడు సృష్టికర్త అని నమ్ముతూ ఉండడం చేతనే ఇంతకాలం బట్టి ప్రాణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు కూడా చేయడం లేదు. పిల్లవాడికి జ్వరంవస్తే దేవుడికి ముడుపుకట్టి మూఢనమ్మకంతో కూర్చున్న ముసలమ్మలాగే, ప్రాణం అంటే మనం తెలుసుకోలేని విషయం అనే నిస్పృహతో వైజ్ఞానికులు కూడా ఇంతకాలం బట్టి ఊరుకున్నారు. వైజ్ఞానికలు కూడా చిన్నప్పుడు మామూలు మూఢనమ్మకాలలో పెరిగిన మనుషులే. అంతకంతకు హెచ్చు విషయ జ్ఞానాన్ని సంపాదించుకొని చిన్ననాటి మూఢనమ్మకాల్ని కొన్నిటిని తొలగించుకుంటారు.

పూర్తిగా నాస్తికభావము కలిగేవరకు వారిలో కూడా గట్టి వాస్తవిక దృష్టి వ్యాపించింది అనుటకు వీలులేదు. దయ్యాలలో నమ్మకము పోని వైజ్ఞానికులు, దైవప్రార్థన చేసే వైజ్ఞానికులు ఉంటూనే ఉన్నారు. అలాగే జీవాత్మ వలన ప్రాణచైతన్యం కలిగిందను మూఢనమ్మకమును చాలామంది వైజ్ఞానికులు విడిచిపెట్టలేదు. అందుచేతనే ప్రాణం గురించి వారు గట్టి పరిశోధనలు సాగించలేదు. అక్కడక్కడ కొన్ని పరిశోధనలు జరుపుచున్నా, అవి ఇంతవరకు చెప్పుకోదగినవిగా లేవు.

రష్యాలో ఓల్గా లేపేషిన్స్ కాయా అను ఆమె జరిపిన పరిశోధల వలన ఇటీవల ఒక కొత్త విషయం బయటపడ్డది. దానితో ప్రాణం యొక్క రహస్యాన్ని గ్రహించడానికి ఒక దారి కనబడుతోంది.

ప్రాణం అంటే జీవాత్మకు సంబంధించనదనీ, జీవాత్మ శరీరం నుంచి ఎగిరిపోవటమే మరణమనీ వ్యాపించియున్న మూఢనమ్మకం మొట్టమొదట వదలిపెట్టాలి. ఎందుకంటే జీవాత్మ అనేది అబద్దం. అయితే మరణమంటే ఏమిటి అని అడుగవచ్చు. ఒక పిందె ఎదిగి కాయ, కాయ ముదిరి పండు, పండు మిగలముగ్గి తరువాత కుళ్ళిపోయినట్లే, మన శరీరం కూడా బాల్యావస్థ నుంచి వేరు వేరు మార్పులు పొందుచున్నది. ఆ మార్పులలో ఒక దశ మరణం ఆ దశ వరకు మార్పులు రాకుండా మనం అడ్డగలిగితే శరీరమునకు మరణము లేకుండా చేసినవారము కాగలము.

అయితే మార్పులు చెందుచున్నదేమిటి?

చెట్లు, జంతువులు, మనుష్యుల యొక్క శరీర పదార్థమునకు ప్రోటోప్లాజమ్ అని పేరు. బయట పదార్థమును ఆహారముగా తీసుకొనుచూ, బయటగాలిని ఊపిరి పీల్చుకొనుచూ ప్రోటోప్లాజమ్ రకరకాలయిన మార్పులను చెందుచున్నది. ఈ మార్పుల వలన శరీరమునకు పెరుగుదల, యవ్వనము, వృద్ధాప్యము, మరణము దశదశలుగా వచ్చుచున్నవి. ప్రోటోప్లాజమ్ యొక్క నిర్మాణమును మనం గ్రహిస్తే ఈ మార్పులను మనం అదుపు ఆజ్ఞలలో ఉంచుకోగలము.

ప్రోటోప్లాజమ్ శరీరములో ఒక ముద్దగాలేదు. గోడలో ఇటుక రాళ్ళవలె ప్రోటోప్లాజమ్ చిన్న చిన్న ముక్కలుగా ఉన్నది. ఒక్కొక్క ముక్కకు కణము (సెల్) అని పేరు. ప్రతీ కణము కూడా ఆహారము తీసుకుంటున్నది. ఊపిరి పీల్చుకుంటున్నది. ఎదుగుతున్నది. చైతన్యం కలిగి ఉన్నది. ప్రాణమని చెప్పెడు గుణములన్నీ ప్రతికణములో కనబడుచున్నవి. అందుచేత కణము యొక్క నిర్మాణమును మనం గ్రహిస్తే, ప్రాణము యొక్క అర్థము తెలుసుకొనవచ్చునని వైజ్ఞానికులు అనుకునేవారు.

శ్రీమతి లెపేషిన్స్ కాయా పరిశోధనల వల్ల ప్రాణగుణములు కలిగియుండుటకు కణము అవసరము లేదని తెలుస్తున్నది. ఉదాహరణకు కోడిగ్రుడ్డులో తెల్లసొన, పచ్చసొన అని రెండు భాగాలు ఉన్నాయి. పచ్చసొనలోనే కణాలు ఉన్నాయి. తెల్లసొనలో కణాలులేవు. పచ్చసొన కోడిపిల్లగా ఎదుగుతుంది. పచ్చసొనలోని కణములు ఆహారమును తీసుకుంటాయి. ఇట్లు కణములు కలిగిన పచ్చసొనకే ప్రాణగుణములు ఉండుట మనము ఎరుగుదుము. తెల్లసొనకు కణములు లేవు కనుక దానికి ప్రాణగుణములు లేవు అనుకున్నాం. కాని, శ్రీమతి లెపేషిన్స్ కాయా పరిశోధనల వలన తెల్లసొనకు కూడా ప్రాణగుణములు కల్పింపబడుతున్నవి. అనగా ఇదివరకు ఆహార పదార్థముగానే వున్న దానిని యిప్పుడు ప్రాణ పదార్థంగా మార్చగల్గుచున్నాము. అనగా ప్రాణపదార్థమును మనం తయారుచేయగల్గుటకు దారి దొరికినదని ఆశ కల్గుచున్నది.

# సంఘదృష్టి లేని సన్యాసులు

**ఒ**క దేశం, ఒక నాగరికత ఏ దారిన పోతున్నదో, చిన్న చిన్న విషయాలే సూచిస్తాయి. పెద్ద విషయాల్లో అందరూ పెద్ద మనుష్యులే. చిన్న విషయాలే లోని భావాల్ని బైట పెట్టుతాయి.

ఈ క్రింది జాబులోని విషయం చిన్న విషయమే. కాని అది ప్రజల పోకడలు తెలుపుచున్నది.

తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట గ్రామం నుంచి శ్రీ మేడిద చిన సుబ్బారావుగారి జాబు ఇది:

"మా గ్రామమునకు 12 మైళ్ళ దూరంలో ముమ్మిడివరం అనే గ్రామమందు 10 సంవత్సరముల వయస్సు గల ఒక హరిజన బాలుడు రమారమి ఒక సంవత్సరము నుండి నిద్రాహారములను మాని, కన్నులు మూసుకుని తపస్సు చేయుచున్నాడు. ఏమియు తినినట్లుగాని, త్రాగినట్లు గాని కన్పించుట లేదు. శరీరం కదులుట లేదు. గవర్నమెంటు వారు ఈ కుర్రవానిని అనుమానించి, ఆ వూరిలో గది కట్టించి, దానిలో ఉంచి బయట తాళం వేసిరి. ఆ విధంగానే ఇప్పటికీ ఉంటున్నాడు. చాలా మంది ప్రజలు రోజూ వచ్చి చూచి వెళ్ళుచున్నారు. ఇది ప్రజలకు చెప్పరాని నమ్మికగా ఉంది. కారణం తెలియజేయగోర్తాను."

ఈ విషయం గురించి కొన్ని పత్రికలు కూడా వార్తలు ప్రకటించినవి. వివరాల్లో తేడాలున్ననూ, మొత్తం మీద ఆ కుర్రవాని స్థితి అసాధారణంగానే ఉంది. అందుచేత వింత.

అసాధారణంగానే ఉన్నా అందులో ఆశ్చర్యం ఏమీ లేదు. ఆరువ్రేళ్ళు ఉన్న మనుషులు అసాధారణమే. అయితే అందులో ఆశ్చర్యం ఏమిటి? ఇటువంటి అసాధారణ విషయాలు కొన్ని రోగముల వల్ల, వికృత రూపం వల్ల ఏర్పడతవి. ఉదాహరణకు రెండు తలల ఆవుపెయ్యిలను, చట్టలు అంటుకొనిన కవల పిల్లలను ప్రదర్శనాలలో పెట్టుతూ ఉంటారు. ఇవి అసాధారణ వికృత రూపాలు. టిక్కెట్టు పెట్టుకొని వింతగా వాటిని జనం చూచివస్తారు.

కవల పిల్ల సంతానం మానవజాతిలో సాధారణం అయిపోయింది. కాని ముగ్గురు నల్గురు ఐదుగురు పుట్టటం అసాధారణం అటువంటి సంతానం కలిగినప్పుడల్లా వార్తా పత్రికలలో ప్రకటిస్తూ ఉన్నారు. అమెరికాలో ఒకామెకు ఐదుగురు పిల్లలు ఒకసారే పుట్టితే ఆ పిల్లల్ని ఇప్పుడు ప్రభుత్వం పోషిస్తున్నది. అప్పటికప్పుడు పిల్లల ఫొటోగ్రాఫులు పేపర్లలో వేస్తారు.

కొన్ని జంతువులకు జబ్బు వస్తే మొగవి ఆడవి గాను, ఆడవి మొగవి గాను మారిపోతాయి. తాటి, కొబ్బరి చెట్లకు మొవ్వులో తెగులు పుట్టితే కొమ్ములు వేస్తాయి. ఇది అసాధారణం. అదే వాటిలో ఉన్న ప్రత్యేకత.

సాధన వల్ల అసాధారణ పనులు చేయవచ్చు. చేతుల మీద నడవడం సర్కస్‌లో చూస్తాం. ఆసనాలు అభ్యసించినవాళ్ళు తలమీద కొంతసేపు నిలుచుంటారు. ప్రాణాయామం అలవాటు ఉంటే ఊపిరి బిగబట్టి ఉండవచ్చు, నాడి ఆపవచ్చు. హస్తలాఘవం వల్ల గారడీలు చేస్తారు. ఇవి తమాషాగా చూస్తాం.

అలాగే దరిద్రుల మధ్య లక్షాధికారి అసాధారణం. వానిని, వాని మేడను చూడటానికి జనం మూగుతారు. ధనికుల మధ్య సాధారణ వ్యక్తి కూడా అసాధారణమే. ఈ వ్యక్తి ఎంత సాధారణంగా ఉండగల్గుచున్నాడో అని ఆ ధనికులు ఆశ్చర్యంగా చూస్తారు.

మానసిక విషయాల్లో కూడా అసాధారణ స్థితులు, సాధనలు ఉన్నవి. పిచ్చి వాళ్ళు, త్రాగినవాళ్ళ యొక్క మానసిక స్థితి అసాధారణ స్థితి. ఒక విషయం మీద అతి అనురాగం అయిపోతే మనస్సు నిలకడ తప్పిపోతుంది. స్పృహ తప్పి వింత ప్రేలాపం రావచ్చు. ఇది హిస్టీరియా స్థితి. ఇదీ అసాధారణమే. తక్కిన ప్రపంచమును మరిచిపోయి ఒకే విషయం మీద ధ్యానం నిలిపితే దానిని సమాధి అంటారు. ముమ్మిడివరంలో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mudha+Nammakalu+Nastika+Drushti**

* * *